నేటి దినపత్రిక
17వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,8 ఏప్రిల్ 2024



# ఎన్నికల పట్ల అత్మవిశ్వాసం కలిగేలా ఫ్లాగ్ మార్చ్



**కుకునూరు,మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల సందర్భంగా కుక్కునూరు మండలం దాచారం,నెమలి పేటల్లో గ్రామాలలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతును నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ,పోలవరం రిటర్నింగ్ అధికారి యం.సూర్య తేజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు,మద్యం,ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల్లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన టిడిపి,కాంగ్రెస్,బిజెపి నేతలు









**ఒంగోలు/ఏలూరు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్. జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దెందులూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ,బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కీలక నేతలు చేరారు.ప్రకాశం జిల్లా లోని జువ్వి గుంటక్రాస్ స్టేపాయింట్ వద్ద ఆదివారం దెందులూరు నియోజక వర్గానికి చెందిన టీడీపీ, బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నుంచి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి వైయస్సార్సీపీ కండువాలు వేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి. శనివారం టిడిపికి రాజీనామా చేసిన టీడీపీ బీసీ సాధికార స్టేట్ కన్వీనర్, ఏపీ గౌడ సంఘం అధ్యక్షులు చలమోలు అశోక్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి భాను ప్రకాష్, సొసైటీ మాజీ అధ్యక్షుడు మేడికొండ శ్రీనివాసరావు, జిల్లా గౌడసంఘం నేతఎం.వరప్రసాద్ వైసీపీలో చేరారు. వైయస్సార్సీపీలోకి చేరిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డీ వీఆర్‌కె చౌదరి,డీసీసీ కార్యదర్శి సీహెచ్ కిరణ్‌చేరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీజేపీ పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు పొన్నూరు శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఏలూరు వైసిపి ఎంపీ అభ్యర్ధి కారుమూరి సునీల్ యాదవ్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు,జానంపేట బాబు, కామిరెడ్డి నాని,గుత్తా ప్రసాద్,బాలస్వామి, గంగరాజు, చల్లగొళ్ల భూస్వామి,తదితర వైయస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## -ఎన్నికల్లో నిర్భయంగా వేసేందుకు ముందుకు రావాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ప్రతిపౌరుడుస్వేచ్ఛాగా, నిర్భయం గా తమఓటుహక్కును వినియోగించు కోవాలని జిల్లా కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ కోరారు. జిల్లాలోఎన్నికలువిజయవంతంగాప్రశాంతంగా నిర్వహించేం దుకు ప్రజలు అంత తమ సహకారం అందించాలన్నారు. సాధారణ ఎన్నికలలో భాగంగా మే13 తేదిన జరిగే ఎన్నికల పోలింగ్ రోజు ప్రతి ఒకఓటరుతమ ఓటుహక్కును వినియో గించుకోవలన్నారు.జిల్లాలోఉన్న 16.25లక్షల ఓటర్లుతమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడంపై జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మన్నారు. త్వరలోజరగబోయేఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకుప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్యల కోసం వాట్సాప్ మెసేజ్,ఫొటోల ద్వారా వాస్తవ సమాచారం ప్రజలకు అధికారయంత్రాంగానికిఅందించాలని కోరారు. దీనికి వాట్సాప్ నెంబర్ 9491041435 అందుబాటులో ఉంచామని, ప్రజలు దీన్ని వినియోగించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఎన్నికల సమాచారం కోసం 1950 టోల్ ఫ్రీనెంబరు ఏర్పాటు చేయడమైందన్నారు.

# ఆర్టీసీ కార్గో బస్సు నుండి రూ.22 లక్షల 57 వేల నగదు స్వాధీనం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం వచ్చిన ఏపీఎస్ఆర్టీసీ కార్గో బస్సులో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రూ.22 లక్షల 57 వేల నగదును జంగారెడ్డిగూడెం పోలీసులు,ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర తెలిపిన వివరాల ప్రకారం ఏపీఎస్ఆర్టీసీ కార్గో బస్సులో నగదు తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేస్తున్నామని,ఈ నేపథ్యంలో స్థానిక బుట్టాయగూడెం రోడ్డులో ఉన్న ఒక ఎలక్ట్రానిక్ షాపు వద్ద కార్గోలోని పార్సిల్స్ దింపుతూ ఉండగా బస్సులో ఆకస్మిక సోదాలు చేశామన్నారు. ఈ సోదాలలో డ్రైవర్ వద్ద ఎటువంటి బిల్లులు , ఆధారాలు లేకుండా అనధికారికంగా ఉన్న రూ.22 లక్షల 57 వేల నగదు ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనిపై డ్రైవర్ని వివరణఅడగగాఇవిడ్రైఫ్రూట్స్ అని జంగారెడ్డిగూడెం బైపాస్‌లో ఒక వ్యక్తికి అందజేయమని వాటిని హైదరాబాదులో ఒక వ్యక్తి ఇచ్చాడని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నగదును స్వాధీనం చేసుకుని కార్గో బస్సునుపోలీస్ స్టేషన్ తరలించమన్నారు. దీనిపై విచారణ చేసి తగుచర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ కే స్లీవ జోజి ఆధ్వర్యంలో సీజ్‌చేసిన నగదును జిల్లా ట్రెజరీకి పంపించినట్లు తెలిపారు. సిఐ పి.రాజేష్,ఎస్ ఐ.జ్యోతిబసు,ఆర్టీసి డి.ఎం.ఎన్నికల ఎస్.ఎస్. టి.సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తో బివిఎస్ రెడ్డి భేటీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** లింగపాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మైత్రి డెవలపర్స్ అధినేత బెంగళూరు భీమ్‌రెడ్డి వెంకటసూరారెడ్డి,(బివిఎస్‌రెడ్డి) శనివారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో ముఖ్యమంత్రిని కలుసుకొని ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను చర్చించినట్లు సమాచారం.

# ప్రతి ఇంటికి సంక్షేమం అందించడంమే లక్ష్యం : ఆళ్లనాని



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి సంక్షేమం అందించ దంమే కాకుండా ,గ్రామంలో మౌలిక సదుపాయల కల్పనకు, గ్రామ అభివృద్ధి పరిచేందుకు పూర్తిగా కృషిచేస్తానని ప్రజల కు మాజీ ఉప ముఖ్య మంత్రి, వైఎస్.ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు ఆళ్లనాని హామీ ఇచ్చారు. ఆదివారం 4వ రోజు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా 27 డివిజన్ కార్పొరేటర్ బత్తిన విజయకుమార్, చలుమోలు సత్యనారాయణ,కొట్టుకోటేశ్వరరావు,జంగంఅర్జున, కందుల చిన్ని, మొందూరి ప్రభు దాస్, పానుగంటి అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం జరిగింది. చొదిమళ్ళలో కార్యకర్తలు ఆళ్ల నానికి స్వాగతం పలికారు.

ఆళ్లనాని ఇంటికి తిరిగి ఓట్లు అర్టించారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ మెంబర్ ఎస్.ఎమ్.ఆర్.పెదబాబు,ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గుడిదేశీ శ్రీనివాస్, ఏ.ఎమ్.సి.చైర్మన్ నెరుసు చిరంజీవి,మంచెం మైబాబు, వివిధ కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## -పోటీ చేసే అభ్యర్థులకు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సూచన



**భీమవరం,మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18వతేదీనుంచి ప్రారంభమవుతుందని, నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18 నుంచిప్రారంభమై25వతేదీతో ముగుస్తుందన్నారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలపరిశీలన26వ తేదీన, నామినేషన్ పత్రాల ఉపసంహరణ ప్రక్రియ 29న ముగుస్తుందన్నారు. మే13న ఎన్నికలు జరుగుతా యని తెలిపారు. 1,463పోలింగ్‌కేంద్రాలలో తాగునీరు, ర్యాంప్, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటుచేశామన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 120శాతం ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉంచామన్నారు.సర్వీస్‌ఓటర్లు,విధుల్లోఉండే ఉద్యో గులు పోస్టల్‌బ్యాలెట్‌ద్వారాఓట్లు వినియోగించుకునే అంశాలపై అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. 18వ తేది నుంచి కలెక్టరేట్‌లో నామినేషన్లు అందుబాటులో ఉంచుతామన్నారు.నామినేషన్ సమయంలో అభ్యర్థు లకు 3 వాహనాలకే అనుమతి ఉందన్నారు. ఆర్వో కార్యాలయానికి వందమీటర్ల వరకు మాత్రమే వాహనాలకు అనుమతి ఉందన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులతో పాటు మరో నలుగురు మాత్రమే లోపలికి వెళ్లడానికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఒక్కొక్క అభ్యర్థి నాలుగు నామినేషన్ పత్రాలు వేయడానికి అవకాశం ఉందన్నారు.జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశామని, ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టార్ అధికారుల టీంలు జిల్లాలో సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు.

# ఆశీర్వదించండి - శభాష్ అనేలా పనిచేస్తాం

## -పార్లమెంట్ అభ్యర్థి పుట్టా, అసెంబ్లీ అభ్యర్థి బడేటి స్పష్టీకరణ




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు పార్లమెంట్, అసెంబ్లీ ప్రజలు, పార్టీ అధినేత చంద్రబాబుశభాష్ అనేలా పనిచేస్తామని, అందరి సహకారంతో జిల్లాను, ఏలూరును అభివృద్ధిపథంలో నడిపిస్తామని,ఆశీర్వదించండి అని ఏలూరు పార్లమెంట్ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఏలూరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరులోని టుబాకో మర్చంట్స్ కళ్యాణ మండపంలో ఆదివారం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను స్థానికంగానే ఉంటానని,ఎవరికి ఏ కష్టం వచ్చినా,అర్ధరాత్రి అయినా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. సైకో జగన్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కేవలం ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న జగన్ ప్రజల ఆస్తులపై కన్నేశారని ఆరోపించారు.విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని, ఆయన సారధ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కోరారు. ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బడేటి చంటి మాట్లాడుతూఈ ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతిఒక్కరూ పెద్దన్న పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎటువంటి అపోహలు, మనస్పర్థలకు తావు ఇవ్వకుండా కలసికట్టుగా పనిచేస్తే ప్రజలు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మధ్యాహ్నపు బలరాం, దాసరి ఆంజనేయులు, చోడే వేంకటరత్నం, పూజారి నిరంజన్, ఉప్పాల జగదీష్ బాబు, జనసేన నాయకులు బివి రాఘవయ్య చౌదరి, నగిరెడ్డి కాశీనరేష్,బీజేపీ నాయకులుకురాళ్ళ సుధాకర్ కృష్ణ,నాగం శివ,ముద్దాని దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉండి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిపై సందిగ్ధత?

## -కార్యకర్తలలో అసహనం ఎమ్మెల్యే రామరాజుకే సీటు ఇవ్వాలని డిమాండ్





**కాళ్ళ,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా ఉంటూ వస్తుంది. ఇటువంటి నియోజకవర్గంలో ప్రస్తుతం టిడిపి వర్గాలలో ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు సిటింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజుకు ఉండి సీటు కేటాయించారు. దీంతో అదే పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు మనస్థాపం చెంది స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు.

ఈ నేపథ్యంలో ఇరువురు నేతలు పోటాపోటీగా ప్రచారం ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణం రాజు టిడిపి లో చేరడంతో ఆయనకు ఉండి సీటు కేటాయిస్తున్నారని వార్తలు రావడంతో రామరాజు వర్గం భగ్గుమంది.అదేజరిగితే ఉండిలో టిడిపిని భూస్థాపితం చేస్తామంటూ రామరాజు వర్గీయులు మండిపడ్డారు.కాగా అటువంటిది ఏమీ లేదని అధిష్టానం నుండి తమకు ఎటువంటి సమాచారం లేదని,అంతా పత్రికలు,సోషల్ మీడియా కల్పనలని రామరాజు తెలియజేస్తున్నారు. అదేవిధంగా రఘురామరాజు ప్రెస్ మీట్ లో చంద్రబాబు నాయుడు తనకు ఉండి సీటు కేటాయించినట్లు ఏమి చెప్పలేదని తెలియ జేస్తున్నారు.అయినప్పటికీ ఉండి సీటు త్రిబులార్‌కు కేటాయించడం జరిగిపోయిందనీ,కేడర్ని బుజ్జగించే సమయం కొరకే అధికారికంగా ప్రకటించలేదని కొందరు భావిస్తున్నారు.ఇదిఇలా ఉండగా రామరాజునే కొనసాగిస్తారని ఆయన వర్గీయులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన ప్రస్తుతం ఉండిలో వాడి వేడి చర్చలు జరుగుతున్నాయి.ఈ గందరగోళం వీడాలంటే ఉండి టీడీపీ కార్యకర్తలు కొన్ని రోజులు ఓపిక పట్టక తప్పదని కొందరు అంటున్నారు.

# నా అంటూనే వెన్నుపోటు పొడిచిన జగన్

## కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నా ఎస్సీలు నా, బీసీలు అంటూనే వారి సబ్ ప్లాన్ నిధులను మొత్తం దండుకుని వారిని వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తాడేపల్లిగూడెం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. తాడేపల్లిగూడెంలోని జనసేన కార్యాలయం వద్దబొలిశెట్టిసమక్షంలోకుంచనపల్లిచెందిన యువకు లు రాకూరి గణేష్, తాడేపల్లి కిషోర్ల ఆధ్వర్యంలో ఎస్సీ యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ వైయస్సార్సీపి పాలనలో ఎస్సీలను నిలువునా మోసం చేశాడని ఆయన పాలనపై ప్రశ్నించిన వారిని చంపేందుకు కూడా వెనకాడ లేదన్నారు. డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు మానసిక ఒత్తిడి చేసి చంపిన వైసిపి వాళ్లు కాదా అని విమర్శించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబు ని శిక్షించకుండగా పార్టీలోనే ఉంచడం జగన్మోహన్ రెడ్డి నైజం తెలుస్తుందన్నారు. ప్రీతి తల్లి ఆవేదనని పట్టించుకోని ప్రభుత్వం ఈరోజు దళితుల పార్టీ అని చెప్పుకోవడం శోచనీయం అన్నారు. జనసేన పై ఉన్న అభిమానం, తనపై ఉన్న నమ్మకంతో జనసేన పార్టీలో చేరుతున్న ప్రతి ఎస్సీ,ఎస్టీ సోదరులకి జనసేన పార్టీ అండగాఉంటుందనిహామీఇచ్చారు.తాను అధికారంలో లేకపోయినా ఈ ఐదేళ్లు అవసరమైనవారికి తోడుగా నిలిచానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దళితులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు

# భావితరాల నిర్మాతలు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు : డిప్యూటీ సిఎం కొట్టు



**తాడేపల్లిగూడెం ,మేజర్ న్యూస్:** భవిష్యత్ తరాల నిర్మాతలు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు అనిఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యన్నారాయణ అన్నారు. తాడేపల్లి గూడెం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అంటే విజ్ఞులు మేధావులు అని మాట్లాడుతూ మీ యొక్క అనుభవం మీ ఆలోచన సలహాలు సూచనలు సమాజానికి ప్రభుత్వానికి ఎంతో అవసరం అని అన్నారు. గతంలో కొన్ని పార్టీలు మేనిఫెస్టోఇచ్చిన హామీలన్నీ చెత్తబుట్టలో పడవేసి ప్రజలను మోసం చేస్తే ఇచ్చిన హామీలన్నీ వందకి 99 శాతం హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిది అని అన్నారు గతంలో 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే మా ప్రభుత్వం వచ్చాక కేవలం 2 సంవత్సరాల్లో 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్మోహనరెడ్డి ప్రభుత్వానిదే అని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా అనేక ప్రభుత్వ సంస్కరణలు తీసుకొచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం అన్నారు

దానిలో భాగమే గ్రామవార్డు సచివాలయ వ్యవత తద్వారా ప్రజలకు ప్రభుత్వం మరింత దగ్గరై అనేక ప్రభుత్వ చేవలందిస్తుంది రైతు భరోసా కేంద్రాలు వైఎస్ఆర్, హెల్త్,క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ విధానం వాలంట్రీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అన్నీ ఇంటి ముంగిటికే అతి సులువుగా చేరుతున్నాయన్నారు గతంలో నేను రాక ముందు తాడేపల్లిగూడెం ఎలావుంది అభివృద్ధిలో నేను వచ్చాక ఎలావుంది ఒక్కసారి ఆలోచించండి. మన గూడెంకు త్వరలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల క్రీడలకు సువిశాల స్టేడియం నిర్మిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన అధికారులు

### ఎలక్ట్రికల్ అధికారులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** జీలుగుమిల్లిలో బ్యాంక్ఆఫ్‌బరోడా వీధిలో లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఎలక్ట్రికల్ జేఈ హరి బాబుకు వినతిపత్రం అందించగా ఆదివారం ఎలక్ట్రికల్ అధికారులులో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. మండుటెండలను లెక్కచేయకుండా ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది సమస్యను పరిష్కరించారని ఎలక్ట్రికల్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్య ను తెలియజేయగానే వార్తాపత్రికలలో ప్రసరించి తమ సమస్య పరిష్కారానికి కృషిచేసిన పాత్రికేయులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పక్కాగా సరిహద్దు చెక్ పోస్ట్‌ల్లో తనిఖీలు

### -తాటియాకులగూడెంలో ఆకస్మిక పరిశీలన చేసిన ఐటిడిఎ పిఓ




**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లలో ముఖ్యంగా బోర్డర్ చెక్ పోస్టుల్లో వాహనాల తనిఖీ పక్కాగా చేపట్టాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్టర్‌లను పరిశీలించి, స్టాటిక్ సర్వేలెన్స్ టీంకి దిశా నిర్దేశం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు లేకుండా నగదు, తదితరాలు తరలిస్తే సీజ్ చేసి,ఖజానాలో భద్రపరిచేందుకు సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. సీజ్ చేసిన వస్తువులు, నగదుకు సరైన రసీదు అందించాలన్నారు.

# ఎంసిఎంసి అనుమతి తరువాతే పొలిటికల్ ప్రకటనలు ప్రసారం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా ఎన్నికల రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేసారు. త్వరలో జరగనున్న 2024 - సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో జిల్లాకి సంబంధించి వివిధ రకాల టీవీ చానల్స్‌లో ప్రసారం అయ్యే రాజకీయ ప్రకటనల నిమిత్తం ముందస్తుగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆమోదం పొందాలన్నారు. సార్వత్రిక ఎన్నికలల్లో పాల్గొనే అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార ప్రకటనలు పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని నియమించడం జరిగిందన్నారు. ప్రకటన అనుమతి కోసం అభ్యర్ధి దరఖాస్తు చేసే సమయంలో రిజిస్టర్డ్ పార్టీలైతే ప్రసార అంశాలను ప్రసార తేదీకి కనీసం 3రోజులు ముందుగా,అన్ రిజిస్టర్డ్ పార్టీలైతే వారం రోజుల ముందు ఎంసిఎంసికి అనుమతి నిమిత్తం అందజేయాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసి అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు అనుమతుల కోసం నిర్దిష్ట దరఖాస్తులో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. ఇందుకోసం ఏలూరుజిల్లాకలక్టరేట్‌కిందిభాగంలోమీడియా సర్టిఫికేషన్

# తెలుగుదేశంలో చేరిన పలువురు నాయకులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు ఈ ఎన్నికల్లో ఓటుతో చరమగీతం పాడాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్ధి బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు పడమరవీధిలోని మధ్యాహ్నపు బలరాం గృహంవద్దజరిగిన కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పసుపుదళంలోకి చేరారు. వారందరికీ ఉమ్మడి అభ్యర్ధి బడేటి చంటి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. జల్లా హరికృష్ణ, తన్నీరు సత్యన్నారాయణ, వెలుగుల సతీష్,సాగిరాజు రవిరాజు, మధ్యాహ్నపు శివశంకర్, కర్పూరపు కృష్ణతో పాటు సుమారు 50మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే ఆళ్ళ నాని ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పాలన అందించి ఉంటే ఇంతమంది నాయకులు,కార్యకర్తలు పార్టీని వీడే పరిస్థితులు ఉండేవి కావన్నారు. ఉన్నత ఆశయంతో చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చేతులు కలిపారని,ఆఆశయసిద్ధికి ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన మధ్యాహ్నపుఈశ్వరీ,బలరాం దంపతులు ప్రతి డివిజన్‌లోపార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నారని,అందుకే



పార్టీలో చేరికలు ఊపందుకున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి, మధ్యాహ్నపు బలరాం, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బొర్రంపాలెంలో చలివేంద్రం ఏర్పాటు



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** బొర్రంపాలెం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త బొమ్మగాని బాల కృష్ణ సహకారంతో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కలపర్తి విజయ్,నల్లమిల్లి శ్రీను, చల్లావెంకట్రావు,చిల్లర ప్రకాష్, పల్లా రమేష్,రామకృష్ణ, వీర రాఘవులు,భాగ్యరాజు ,గణపతి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో మనకోసం మన నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణం లోని 17వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం లో టీడీపీ,బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ పాల్గొని ఇంటింటికి తిరిగి ఓట్ల అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయ్యిందని, పేదల మధ్య తరగతిప్రజలు పై పెద్ద ఎత్తున పన్నులు భారం వేసిందని విమర్శించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వార్డులోని పలు సమస్యలను ప్రజలు నాయకర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీనాయకులు,కార్యకర్తలు,జనసైనికులు,వీరమహిళలు పాల్గొన్నారు.

### ప్రత్యేక హొదా కాంగ్రెస్‌తోనే సాధ్యం - కానూరి బుజ్జి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి ప్రత్యేక హొదా రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాజ్యమ వుతుం దని, నర్సాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర్ (బుజ్జి) అన్నారు. ఆదివారం పట్టణంలోని మెయిన్ రోడ్డు,శ్రీలక్ష్మీ థియేటర్ ఏరియాలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులు,తదితరులను కలిసి రాష్ట్రంలో షర్మిలా నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతం అయ్యిందని, ప్రజలంతా కాంగ్రెస్ నాయకత్వం కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూడి శ్రీనివాస్, గుబ్బల కృష్ణారావు, ముస్కోడి సాల్మన్,అమర్, విశ్వేశ్వరరావు,సాధనాల చిన్ని పాల్గొన్నారు.

### పత్తేబాద వద్ద ప్రభుత్వ వైన్ షాప్ తరలించాలి

#### -మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా శాఖ డిమాండ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పత్తేబాద నుండి అశోక్ నగర్ వెళ్లే మార్గంలో డీమార్ట్ ఏరియాలో గల ప్రభుత్వ వైన్ షాపును వేరే చోటికి తరలించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల,మన్నవ యామిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పత్తేబాదలో వైన్ షాపును మరోచోటికి తరలించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను సంతకం రూపంలో వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరక శ్యామల, మన్నవ యామిని మాట్లాడుతూ మద్యం దుష్ప్రరిణామాలను తెలిస్తే దీనిని సేవించడం తప్పు అన్న భావన ప్రజల్లోకి వచ్చేలా ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉద్ఘాటించారు. మద్యం రూపంలో విషం సేవిస్తున్నామని ప్రజలు గ్రహించాలన్నారు.

# భావితరాల భవిష్యత్తు కోసం జగనన్నని ఆశీర్వదించండి





### ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

**కలిదిండి,మేజర్‌న్యూస్ :**రేపటి తరాల భవిష్యత్తు కోసం కైకలూరు నియోజకవర్గంలోనే పేదవాని ఇంజనీరింగ్ కళాశాలను ఇక్కడ నిర్మించటం చాలాగర్వంగాఉందని,అనేకసంక్షేమ పథకాలతో ముందుకు వెళుతుంటే ఈ ప్రతిపక్ష నాయకులు ఆర్యవైశ్యుల కిరాణా షాపులను గంజాయి షాపులుగా చిత్రించి హేళనగా మాట్లాడడం వారి యొక్క సంస్కారానికి అర్థం పడుతుందని ఖండించారు. ఒకవైపు సెంట్రల్ గవర్నమెంట్ ఆంధ్రప్రదేశ్ సేల్స్ అభివృద్ధిలోమంచి ప్రగతి సాధిస్తుందని తెలుపుతుంటే వీరు మాత్రం ఈ విధంగా బురద జల్లుతున్నారని వైసిపి అభ్యర్థి దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కలిదిండి మండలం బట్రింకలగురువు, వెంకటాపురం కాలనీ లో గుడ్ మార్నింగ్ కలిదిండి కార్యక్రమంలో నాయకులతో కలిసి పాల్గొ ప్రజలకు శుభోదయం పలుకుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలనుతెలుసుకుంటూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రజాపాలన చేస్తున్న జగన్‌ని ఆశీర్వదించాలి అని ప్రజలకు అభివాదం తెలుపుతూ ముందుకు సాగారు. వీరికి ప్రజలు స్వాగతం పలుకుతూ హారతుల పట్టి స్వాగతం తెలిపారు. ఎమ్మెల్యే డిఎన్ఆర్ మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి వారి ముందుకు వెళుతుంటే మాకు ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా మాకు నేరుగా అందుతున్నాయని తెలుపుతున్నారని అలాగే గ్రామంలో ఇంకా ఏమ్మన్నా మౌలిక వసతులు కొరత ఉన్నా వాటిని మరల అధికారం రాగానే పరిష్కరిస్తామని ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని రమేష్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచ్ సాన మీనా సరస్వతి రాము,జిల్లా వ్యవసాయ సలహా మండలి చిట్టూరి వెంకటేశ్వరరావు, చిట్టూరి నాంచారయ్య, మాజీ ఏఎంసి ఛైర్మన్ నీలపాల వెంకటేశ్వరరావు, కలిదిండి పీఏసీఎస్ అధ్యక్షులు వడుపు రామారావు, మాజీ ఏఎంసి వైస్ ఛైర్మన్ పాము రవికుమార్, కలిదిండి సర్పంచ్ మసీముక్కు మారుతి ప్రసన్న వెంకటేశ్వరరావు, సంతోషపురం సర్పంచ్ ద్రోణాద్రి నాగలక్ష్మి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాల శ్రీరామరక్ష



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామగ్రామాన చేపట్టిన అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలకు అందించిన సంక్షేమమే విజయానికి శ్రీరామరక్షగా నిలుస్తాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదివారం భట్లమగుటూరు ఎన్నికల శంఖారావం పాదయాత్ర లో అన్నారు. ఇంటింటికీ ప్రచారం నిర్వహించి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి సీఎం జగన్‌కు అండగా ఉండాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, సీఎం జగన్ పాలనలో ప్రతీ గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గంలో కాలనీల్లో టీడీపీ ప్రభుత్వ హయాంలో తట్టడు మట్టి వేయలేదన్నారు. రోడ్లు నిర్లక్ష్యానిక గురయ్యాయన్నారు. 2019 లో అధికారం చేపట్టిన తరువాత భట్లమగుటూరులోనే పలు ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, రహదారులు నిర్మించినట్లు తెలిపారు. దాదాపు చిన్నగ్రామంలో రూ. 2కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడు కోట్లాది రూపాయల సంక్షేమం అమలు చేయడం జరిగిందన్నారు. గతంలో సుప్రీం కోర్టు జస్టిస్ స్వర్గీయ రామస్వామి సూచనలు సలహాలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అదే అభివృద్ధిని కొనసాగించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సీఎం జగన్ పాలనలో ఎన్నో కాలనీలకు రోడ్లు నిర్మాణాలు, ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయినా టీడీపీ దుష్ప్రచారం చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నా రు. ఓట్లు వేయలేదని పితాని భట్ల మగుటూరుని నిర్లక్ష్యం చేసారని ఆరోపించారు.

# దళితుల ద్రోహి జగన్మోహన్ రెడ్డి

**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం తామరడ గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు కడలి వెంకటరమణ ,మామిడి శెట్టి సత్యనారాయణ ,కట్టా గణేష్ ,నేలపూడి సురేష్ ల ఆధ్వర్యంలో తామరాడ అరుంధతి పేట నుంచి 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో పితాని సత్యనారాయణ సమక్షంలో చేరారు. తానేటి మసేను, కడిమి శ్రీను, కడిమి వెంకటేశులు, నేదునూరి శివరావు, ముప్పిడి సుధాకర్, ఉందుర్తి రాజేష్, కడిమి సోమేశ్వరరావు, కడిమి గణేష్, కడిమి సుబ్రహ్మణ్యం, కడిమి నాగరాజు, కడిమి రాంబాబు, కడిమి గణపతి, కడిమి ప్రసాద్, కడిమి శ్యాంబాబు, కడిమి పేరా రాంబాబు, తానేటి సురేష్, కడిమి ఏసు, కడిమి పెళ్ళికొడుకు రాజేష్, కడిమి రిక్కి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల మేనమామగా ఉంటానన్న జగన్మోహన్ రెడ్డి దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేశాడని దళితులు మండిపడ్డారు. దళితుల 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి దళిత సంక్షేమాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు.


**చిన్నం వారి పాలెంలో :** పెనుగొండ మండలం చిన్నం వారి పాలెం దళితులు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సమక్షంలో



తెలుగుదేశం పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన అంత మొందెందుకు దళితుల సిద్ధంగా ఉన్నారని దళితులు అన్నారు. పత్తిపాటి యోహాను, పత్తిపాటి ఆనందు, చుట్టుగుళ్ళ గోపి,యార్లగడ్డ డెన్నిస్, యార్లగడ్డ దినేష్, అయినవిల్లి మహేష్,అయినవిల్లి ప్రభాకర్,అయినవిల్లి వెంకటేశ్వరరావు,అయినవిల్లి ముత్యాలు,మందా శ్రీను, చేట్ల అజయ్,చేట్ల సురేష్,కొడమంచిలి స్టీఫెన్, నంద్రు చుట్టుగుల్ల రజిత్, కొడమంచిలి యాకోబు,బెల్వేటి బాలు, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు కూటమి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.

# సెంట్రల్ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా కల్పనా కుమారి ఎంపిక

### ఆమె ప్రభుత్వ వైద్యుడు రాంబాబు భార్య - పలువురి అభినందనలు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో డెంటల్ డాక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కే రాంబాబు సతీమణి కల్పనా కుమారి సెంట్రల్ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికయ్యారు.ఈ మేరకు డిప్యూటీ డైరెక్టర్ నుండినియామకపత్రంవచ్చింది.కల్పనాకుమారి ఇంటర్మీడి యట్ విజయవాడలో చదివారు. అనంతరం బీఫార్మసీ బాపట్లలో చదవగా, ఎంఫార్మసీ తిరుపతి మహిళా యూనివర్సిటీలో పూర్తి చేశారు.ఆమె కొంతకాలం జోగయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫ్యాకల్టీగా పనిచేసారు. చిన్ననాటి నుండి వైద్య రంగంపై ఆసక్తి ఉండటంతో ఎం ఫార్మసీ పూర్తి చేసి డ్రగ్ ఇన్స్పెక్టర్ పరీక్ష రాసినట్లు తెలిపారు. మూడేళ్లపాటు ఢిల్లీలో పని చేయాల్సి ఉంటుందని, అనంతరం రాష్ట్ర సర్వీసుకు బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. నరసాపురంలో స్థిరపడిన డాక్టర్ రాంబాబు దంత వైద్యులుగా మంచి పేరు తెచ్చుకున్నారు. అదే కోవలో ఆయన సతీమణి కూడా ఉన్నత విద్య అభ్యసించి సెంట్రల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాన్ని పొందారు. కల్పనా కుమారిని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ప్రశంసించారు.

## నేడు కొల్లేరు వల కార్మికుల సమావేశం



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కొల్లేరులో ప్రతినిత్యం జీవనోపాధి కోసం చేపలు, రొయ్యలు పట్టుబడులకు వెళుతున్న వలలు కార్మికులు వారి సమస్యలు తెలియపరచడం కోసం సోమవారం సాయంత్రం కైకలూరు సిఎన్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు కైకలూరు, మండవల్లి మండలాల్లోని కొల్లేరు గ్రామాల వల కార్మికుల ఆత్మీయ సమావేశం నిర్వహించబడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే యేసు రాజు ఒక ప్రకటనలోతెలిపారు. ఈ ఆత్మీయ సమావేశానికి కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. కావున కైకలూరు నియోజకవర్గంలోని కొల్లేరు లంక గ్రామాల వల కార్మికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఏసు కోరారు.

## సారా తయారీ కేంద్రంపై దాడులు



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** టి.నరసాపురం మండలం వెలగపూడి గ్రామములో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న సారాయి తయారీ కేంద్రం పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని,2 అల్యూమినియం డ్రమ్ములలో 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి కేసు నమోదు చేశారు

## చిన్ననాటి నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలి


### జెబీరా ఛైర్మన్ జాకోబ్ బీరా




**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:**చిన్ననాటి నుండే విద్యాబుద్ధులతోపాటు, క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని జె బీరా విద్యాసంస్థల ఛైర్మన్ జాకోబ్ బీరా అన్నారు. ఆదివారం మండలంలోని సీతారాంపురంలో గల హోప్ క్యాంపస్లో కేజీ,ఫిఫ్త్‌క్లాస్‌విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తమ విద్యాసంస్థల నుండి ఎంతోమందిపేదవిద్యార్థులకు ఉచితముగా సేవలందిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈకార్యక్రమంలోవిద్యా సంస్థల కార్యదర్శి జోసెఫ్ బీరా,జయశీల, డైరెక్టర్ పిన్ని బీరా, సన్ షైన్ నల్లి, శారా రాణి, గ్రామ సర్పంచ్దొండపాటి వెంకట్ తదితరులు మాట్లాడారు. వివిధ పాఠశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

### మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలు



**పెదవేగి, మేజర్‌న్యూస్:** పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ ఎంఆర్సీ కాలనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా,మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్‌తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామానికి చెందిన తాడేపల్లి సుధీర్, తోటసురేష్‌లు శనివారం రాత్రి ముందూరులోని బంధువుల ఇంటికి వెళ్ళి,రాత్రి తొమ్మిది గంటల సమయంలో తిరిగి వస్తున్నారు. ఎంఆర్సీ కాలనీ దాటిన తరువాత జాతీయ ఆయిల్ఫామ్ పరిశోధనా సం చలనాలయమ్ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తాడేపల్లి సుధీర్, తోట సురేష్ ఇద్దరి తలలకు తీవ్ర గాయాలయ్యారు. తాడేపల్లి సుధీర్(23) అక్కడికక్కడే మృతిచెందగా, సురేష్ను ఏలూరు. తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడలో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం
8 ఏప్రిల్ 2024


## సౌభాగ్య లక్ష్మి అమ్మ వారి తాళి బొట్టు చోరీ -దొంగ గుర్తింపు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉదయం సుమారు 7.30 గం సమయంలో ఏలూరు సత్రంపాడులో గల సౌభాగ్య లక్ష్మి అమ్మ వారి ఆలయంలో ఒక గుర్తు తెలియని దొంగ ప్రవేశించి అమ్మ వారి బంగారు తాడుతో కలిగిన తాలిబొట్టును దొంగిలించి పారిపోయాడు. ఈ విషయం పై పోలీసు వారికి రాబడిన సమాచారం పై ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఆ దొంగ తనం పై ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,ఏలూరు డిఎస్పీ ఇ శ్రీనివాసులు ఆదేశాలపై ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ వి.వేంకటేశ్వర రావు ప్రత్యేక పర్యవేక్షణలో టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టి అమ్మ వారి గుడిలో దేవుని అభరణాలు దొంగిలించిన దొంగను గుర్తించారు. దొంగను అతి త్వరలో పట్టుకొని కోర్టు ఎదుట హాజరు పరుస్తామని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలియచేశారు.



## బీజేపీ,దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. నల్ల ధనం తీసి పేదల అకౌంట్ లో 15 లక్షలు వేస్తామని వెయ్యలేదన్నారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగులు ఇస్తాము అని మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి.ప్రసాద్,అర్ లింగరాజు,జి.రాజుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏలూరు పవర్ పేట అన్నే భవనంలో ఆదివారం జరిగిన రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీ వరి కోతలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం దారుణమని విమర్శించారు. అయినకాడికి దళారులకు అమ్ముకుని అన్నదాతలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 75 కేజీల ధాన్యం బస్తాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ.1652, సాధారణ రకానికి రూ.1637 కాగా ప్రస్తుతం రూ.1250 లకే దళారులు కొనుగోలు చేస్తున్నారని ఫలితంగా బస్తాకు రూ.400 వరకు రైతులు నష్టపోతున్నారని చెప్పారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో కొన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచారని, ఏలూరు జిల్లాలో ఒక్క కొనుగోలు కేంద్రం కూడా తెరవకపోవడం వలన రైతులు నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరచి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు టిడ్కో గృహాల ఉచిత హామీ పట్ల మహిళల హర్షం

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లులో జరిగిన ప్రజా గళం భారీ బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు టిడ్కో గృహాలను ఉచితంగా ఇవ్వడంతో పాటు వచ్చే శ్రావణమాసంలో గృహప్రవేశాలు చేయిస్తామని ఇచ్చిన హామీ పట్ల టిడ్కో గృహాల కాలనీ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కాలనీలో పెద్ద సంఖ్యలో సమావేశమైన మహిళలు విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. రాబోయే టిడిపి ,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వంలో నే తన సొంతింటి కల నెరవేరుతుందని, పండగ చేసుకుంటామని తెలిపారు. ఎన్నికల్లో సీఎం జగన్ అందరికీ గృహాలు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకోకపోగా తమ గృహాలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి లక్షలాది రూపాయల సొమ్మును తీసుకున్నాడని, ఇప్పుడు తమను వాయిదాల సొమ్మును వడ్డీతో కట్టమని బ్యాంకు ఉద్యోగులు ఒత్తిడి చేస్తూ ఇబ్బంది పెడుతున్నారనిఆరోపించారు. సొమ్ములు చెల్లించకపోతే గృహాలను వేలం వేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా బాధలను చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే రామానాయుడు తీసుకువెళ్లినందునే ఉచిత హామీ ఇచ్చారన్నారు. సీఎం జగన్‌ను బటన్ నొక్కి తరిమికొట్టేందుకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నామని మహిళలు ముక్తకంఠంతో తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు,ఎమ్మెల్యేగా రామానాయుడును గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని శశిరేఖ,సంగుల విజయలక్ష్మి ,వర్ధినిది దుర్గ, బోనం దేవి ,ఉషాకుమారి,మన్మధ,నాగలక్ష్మి, వెంకటలక్ష్మి,తులసి, తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే శ్రీ రంగనాథ్ రాజు పరామర్శ



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :**జుత్తిగ వైఎస్ఆర్సిపి నాయకులు గుడిమెట్ల సాయి మురళి రెడ్డి వారి తల్లి ఇటీవల స్వర్గస్తులైనారు, వారి నివాస గృహానికి మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజువిచ్చేసి పరామర్శించారు, వారి వెంట నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికార పార్టీతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము



**కైకలూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారాన్ని ప్రతి వాడలో ఇంటింటికి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని నేను మీకు అండగా ఉంటానని తెలియజేశారు. కైకలూరు మండలం ఆటపాక పంచాయితీ పరిధిలోని ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ కి గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ సమస్యల్ని తెలియజేస్తూ, అధికార ప్రభుత్వంలో చాలా ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నామని, అదే మిమ్మల్ని గెలిపిస్తే మాకు మంచి జరుగుతుందని, మీలాంటి మంచి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన భాధ్యత మేము తీసుకుంటామని, ప్రతి ఒక్కరం ఒక సైనికుడులా పనిచేసి మీకు అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఫాయేలు, బి సుబ్బారావు, ఆర్ సునీల్, జి దావీదు, సిహెచ్ బేబి, ఎం నాగమణి, పి ఆనంద్, యు శ్రీను, ఉమ్మిత్త వీర రాఘవేంద్రరావు , పళ్ళెం నాగేశ్వరరావు, పళ్ళెం ఆదియ్య, పిల్లనగ్రోవి ఎస్తేరు రాణి, కోనాల జయరాజు, వాసిపల్లి రమేష్ దోమా శేఖర్, యాళ్ళ ప్రకాశరావు, మరియు, గ్రామస్థులు గ్రామ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు జూట్‌మిల్లు మూసివేతను ఖండించిన ఐఎఫ్‌టియు

ఏలూరు,మేజర్‌న్యూస్ : కొత్తూరు కృష్ణా హెస్సియన్ జూట్ మిల్లును యాజమాన్యం సోమవారం నుండి మూసి వస్తున్నట్లుగా ప్రకటించింది. యాజమాన్య చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ మూసివేత చట్టవిరుద్ధమని, అక్రమమని ప్రకటిస్తున్నాం. గత కొంతకాలంగా కార్మికులకు పనులు లేకుండా చేసి ఒక పథకం ప్రకారం మిల్లును అక్రమంగా మూసివేశారు. ఏలూరు మిల్లు మూసివేసిన నేపథ్యంలో రియల్ ఎస్టేట్ లాభాలు రుచి మరిగిన యాజమాన్యం కొత్తూరులో అదే పద్ధతిలో మూసివేసి కార్మికులను బజారునపడేసి లాభాలు పొందాలని చూస్తున్నది. ఈ చర్యను ప్రభుత్వం నిలువరించాలని కోరుతున్నాం. దురుద్దేశంతో యాజమాన్యం మిల్లు మూసివేతకు పాల్పడుతున్నందున అందుకు అనుమతి ఇవ్వకుండా, మరెవరైనా మిల్లును తీసుకొని నడిపించేందుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాం. ప్రభుత్వము ఆ విధంగా మిల్లును నడిచే విధంగా చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## గుంపర్రులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



యలమంచిలి, మేజర్ న్యూస్ :మండలం గుంపర్రు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఓటర్లకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో తనను గెలిపించాలని అర్జున్ రావు, ఈ కార్యక్రమంలో యలమంచిలి మండల అధ్యక్షులు గోడి నాగ మోహన్ రావు, జిల్లా సెక్రెటరీ యలమర్తి మోహన్ రావు , పోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ రిఫరీగా ఎన్.పోశయ్య



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ రెఫరీగా అర్హత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారిపాటి రాజేష్ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్.సుగుణ వైస్ చైర్మన్ కలింగ లక్ష్మణరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ పోశయ్య ఎం ఎస్ సి (బి డి టి), ఎం ఎస్ సి ( పీహెచ్ వై) ఎంఈడి 2018 డీఎస్సీ నందు స్పోర్ట్స్ కోటా వాలీబాల్ నందు స్కూల్ అసిస్టెంట్ గా బి ఎస్ ఉద్యోగం పొందియున్నారు. ప్రస్తుతం పెంటపాడు పోస్ట్ బేసిక్ పాఠశాల నందు పిజిటి ( బిఎస్ ) గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన 2022 సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా సర్వీసెస్ వాలీబాల్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించడం జరిగింది. 2023 డిసెంబర్– జనవరి సెషన్ నందు స్పోర్ట్స్ అథార్టీ ఆఫ్ ఇండియా, నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ బెంగళూరులో ఆరు వారాలపాటు జరిగిన ట్రైనింగ్ ను పూర్తిచేసి సర్టిఫికెట్ పొందడం విశేషం. ఈ కోర్సును ఆంధ్రప్రదేశ్ నుండి 11 మంది చేయగా వారిలో ఈయన ఒకరు కావడం విశేషం. నేషనల్ వైడ్ గా ఈ కోర్స్ 225 మంది చేసి ఉన్నారు. అయితే ఈ కోర్స్ తను సబ్జెక్టు టీచర్ అయినా వాలీబాల్ ఆట మీద ఉన్న అభిమానంతో తన్ను సొంత ఖర్చుతో సుమారు రూ.50వేలు సొంత సెలవులు వాడుకొని చేయడం జరిగినది.

## చింతలపూడి ప్రాజెక్టు పూర్తికి కృషి :ఎమ్మెల్యే కె పి సారథి

**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి,ప్రజల, రైతుల సమస్యలు పరిష్కరిస్తాననినూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,బిజెపీ పార్టీ మిత్ర పక్షాల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారధి అన్నారు. మండల కేంద్రమైన అగిరిపల్లి గ్రామలో శనివారం జయహో బిసి కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా పాల్గొన్న కొలుసు పార్థసారధి మాట్లాడుతూ మండలం పరిధి గ్రామాలలో ప్రధాన సమస్యలు,అక్కడ ప్రజలను అడిగి తెలుసుకుంటూ, ప్రధాన సమస్య ఫ్లోరైడ్ భారీ నుంచి ప్రజలను విముక్తి కల్పించి రక్షిత మంచినీటి సరఫరాకు ప్రత్యేకమైన చర్య తీసుకుంటాను అని ఈ సందర్భంగా హామీ ఇచారు. మండలంలోని వివిధ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు వ్యక్తిగతంగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్నటువంటి సిసి రోడ్లు, ప్రధాన డ్రైన్లు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం లాంటి సమస్యలను పరిష్కరిస్తానని, అదే విధంగా గొర్రెలు,మేకల పెంపకం దారులకు, గీత కార్మికులకు, అన్ని బీసీ కులాల కు స్వయం ఉపాధి రుణాలను, బీసీ కార్పొరేషన్ల నుంచి మంజూరు చేయించి, మీకు స్వయం ఉపాధి కల్పిస్తామని, అదే విధంగా డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబ నకు కృషి చేస్తానని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ కుటుంబానికి పెన్షన్ సాంక్షన్ చేపిస్తామని హామీ ఇచ్చారు.



## నన్నయ విద్యార్థినికి రజిత పతకం

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం ఫార్మసీ విభాగానికి చెందిన వి. న్యూ రోజీ, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్షిప్లో రజత పతకాన్ని సాధించింది. భోపాల్లోని ఎల్ఎన్సిటి విశ్వవిద్యాలయం నిర్వహించిన పోటీల్లో రోజీ ఈ పతకాన్ని సాధించింది. న్యూ రోసీ పోటీ అంతటా అసాధారణమైన నైపుణ్యం మరియు దృఢ నిశ్చయాన్ని ప్రదర్శించింది. ఆమె అద్భుతమైన ప్రదర్శన సంస్థకు గొప్ప గౌరవాన్ని తెచ్చిపెట్టింది. విద్యావేత్తలు, పాఠ్యేతర కార్యకలాపాలు రెండింటిలోనూ నైపుణ్యాన్ని పెంపొందించడానికి నన్నయ యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది.



ఆమె అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, నన్నయ క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ. అశోక్, రోజీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రోజీ ప్రతిభను పెంపొందించడంలో వారి మార్గదర్శకత్వం మరియు మద్దతును చూపిన ఫార్మసీ డిపార్ట్మెంట్ బోధనా సిబ్బందికి కూడా అతను హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. బోధనా సిబ్బంది లిఖిత, డా. హీరా, డా. సురేంద్ర, నిత్యానంద్ అరుణ బోధనేతర సిబ్బంది, ఫార్మసీ విద్యార్థులు వి న్యూ రోసీ విశేషమైన సాఫల్యం కోసం మెచ్చుకున్నారు. ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు ఆశీర్వాదాలను అందజేసారు.

## దాడి చేసిన వ్యక్తులపై
# అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : విలీన మండలాల పరిధిలోని గ్రామాల్లో ఆదివాసీలపై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు ఆదివారం డిమాండ్ చేశారు.

ఎలక్షన్ పేరుతో రాత్రి పూట ఆదివాసి గ్రామాల్లో ఎలక్షన్ ప్రచారం చేసుకుంటూ, ఆదివాసీలపై దాడి చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు అనుచరులు, వైసీపీ పార్టీ మనుషులు, పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సురేష్ బాబు పేర్కొన్నారు. ఎలక్షన్ పేరుతో రాత్రి పూట ఆదివాసి గ్రామాల్లో గొడవలు పెడుతున్న వైసీపీ ఎమ్మెల్సీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కారం సురేష్ బాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎక్కడ? అని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ట్రైకర్ రుణాలు, బీసీ కార్పొరేషన్ రుణాలు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, అగ్రవర్ణాల కార్పొరేషన్ రుణాలు, కాపు కార్పొరేషన్ రుణాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో పేదవాడికి ఇంతవరకు గూడు లేదని, రాష్ట్రానికి రాజధాని లేదని, రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు లేవన్నారు. ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, జీవో నెంబర్ 03 కు రివ్యూ పిటిషన్ విషయంలో అధికారపార్టీఇంతవరకుఎలాంటి ప్రత్యామ్నాయం చూపించలేదన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో 1917, 1/59,1/70 చట్టాలు అమలు చేయడం లేదని, పీసా (గ్రామ సభ) చట్టం, అటవీ సంరక్షణ సవరణ బిల్లు 2023ను ఎందుకు ఆమోదించారని ప్రశ్నించిన అమాయక ఆదివాసీలపై గత రాత్రి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని కూనవరం మండలం కుటూరు గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్సీ అనంత బాబును ప్రశ్నించినందుకు అనంత బాబు అనుచరులు, పోలీసులు అమాయక ఆదివాసీలపై దాడి చేసి తూపాకిలతో బెదిరించటమే కాకుండా తూపాకి మడమతో మిడియం రాముకి తలపైన, సోడే వినోద్ కు వీపుపై తీవ్రంగా కొట్టడం జరిగిందన్నారు. అలాగే ఎలక్షన్ కమిషన్ రాత్రిపూట ప్రచారం చేయాలని కొత్త రూల్ ఏమైనా పెట్టిందా అని ప్రశ్నించారు. కాబట్టి ఎమ్మెల్సీ అనంత బాబుపై ఉన్న కండిషన్ బెయిల్ రద్దు చేయాలని, ఏజెన్సీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి తక్షణమే ఎమ్మెల్సీ అనంతబాబును సెంట్రల్ జైలుకు పంపించాలని ఎలక్షన్ కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ సమాజం గొడవలతో కాకుండా రానున్న ఎలక్షన్లలో కర్రలు, తుపాకులు కంటే పదునైన ఆయుధం ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## వైశ్యలను గంజాయి అమ్మేవారిగా వ్యాఖ్యానించడం తగదు

### - స్నేహితులతో కలసి వెళితే బలవంతంగా టిడిపి కండువా కప్పారు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** చంద్రబాబు వైశ్యలను గంజాయి అమ్మేవారిగా వ్యాక్యానించడం పై వై. ఎస్.ఆర్.కాంగ్రెస్ నగర వాణిజ్య సెల్ కన్వీనర్ బుర్రంశెట్టి బ్రహ్మయ్య తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. చంద్రబాబు వ్యాఖ్యలను తీవ్రంగా బ్రహ్మయ్య ఖండించారు. ఆదివారం ఏలూరు ఎమ్.ఎల్.ఏ. ఆళ్ల నాని క్యాంప్ కార్యాలయంలో ఆళ్ల నానిని బుర్రంశెట్టి బ్రహ్మయ్య కలసి తనపై అపోహలు నమ్మ వొద్దని,పాత పరిచియాల వలన స్నేహితులతో కలసి టి.డి.పి.ఎమ్.ఎల్.ఏ. అభ్యర్థి బడేటి చంటిని కలవగా,అక్కడున్న టి.డి.పి. వారు బలవంతంగా నాకు ఇష్టం లేకుండా,టి.డి.పి. పార్టీ ఖండువా నాపై కప్పారే తప్ప నాకు టి.డి.పి.లో చేరే ఆలోచన ఎంత మాత్రం లేదని,నేను వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తనని, పార్టీ బలోపేతానికి, ఆళ్ల నాని గెలుపుకి నా శాయ శక్తుల కష్టపడతానని అన్నారు. వైశ్యల అభివృద్ధికి పాటు పడే జగన్ మోహన్ రెడ్డి విజయానికి వైశ్యలు కృషి చెయ్యాలని బ్రహ్మయ్య కోరారు. వారి వెంట కోఅప్షన్ సభ్యులు గుడివాడ రామ చంద్ర కిషోర్,రాష్ట్ర వైశ్య నాయకులు మోటమర్రి సదానందం,ఈడా చెర్మన్,నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్ వున్నారు.

## ఈనెల 9న ఉగాది కవి సమ్మేళనం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:**ఉగాది సందర్భంగా శివుడు కళా సేవా స్రవంతి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు మార్టేరు రోటరీ హాల్ నందు ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు శివుడు సంస్థ సభ్యులు ఎల్.వి.ఎస్ మూర్తి, పి.వెంకట్రామయ్య తెలిపారు.విద్యార్థిని విద్యార్థులకు కవితల పోటీ నిర్వహించి బహుమతులు అందజేస్తారన్నారు.మరిన్ని వివరాలకు 9705292925 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## ఓడూరులో 30 మంది తెలుగుదేశం పార్టీలో చేరిక



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** ఓడూరు గ్రామం లో 30 మంది దళితులు, మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. జగన్ రెడ్డి ప్రభుత్వం 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి, దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేసిందని ఇటువంటి అరాచక ప్రభుత్వాన్ని సాగనంపెందుకే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు దళితులు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఆసూరి అశోక్ కుమార్, సాదే శ్రీను ,గడ్డం చిట్టిబాబు, నేతల బాబురావు ,నేతల చిట్టిబాబు, గొల్ల విష్ణువు ,గొల్ల సురేష్ కుమార్ ,మాకా పద్మరాజు ,మాకా వెంకటేష్ ,వెంకటేష్ కొట్టు సత్యవంతుడు, ఆసూరి రాజకుమార్ ,బుర్ర భాస్కరరావు ,మామిడిపల్లి కాంతారావు, మామిడిపల్లి విజయబాబు ,కప్పల యిర్మియా ,కప్పల చంటి ,గేద్దం కిరణ్ కుమార్ ,బుర్ర సురేష్, సాదే విజయ్ కుమార్ ,దుండి శ్రీను, గేద్దం సునీల్ ,దుండి సాగర్, నల్లి నాగేశ్వరరావు, మారంపూడి వెంకటేశ్వరరావు, మారంపూడి రవీంద్ర ,దాసరి అఖిల్ ,ఆసూరి శ్రీను ,నేతల చిన్నారావు, ఉన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ నరసింహరాజు (చెరుకువాడ రాజు) పీతల బాబ్జి, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.